Vol 1. Issue 1 .2024

# పోతన భాగవతము - సజీవ పాత్ర చిత్రణ

1. డా॥వి.పవన్ కుమార్ రెడ్డి,తెలుగు అధ్యాపకులు
కాకరపర్తి భావనారాయణ కళాశాల (స్వయంప్రతిపత్తి),విజయవాడ.
2. ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ,శాఖాధిపతి, తెలుగు అధ్యయన శాఖ
శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం,తిరుపతి.

## Abstract

కవి పరిచయం : "సహజ కవి" బిరుదాంకితుడైన పోతన తెలుగు కవులలో సుప్రసిద్ధుడు. ఈయన 15 వ శతాబ్దానికి చెందినవాడు. వరంగల్ జిల్లా బమ్మెర గ్రామం అని కొందరు, కడప జిల్లా ఒంటిమిట్ట అని మరికొందరు పోతన నివాస స్థలాలుగా చెబుతారు. తల్లిదండ్రులు లక్కమాంబ, కేసయ్య లు."సహజ కవి" బిరుదాంకితుడు పోతన. సంస్కృతంలో గల అష్టాదశ పురాణాలలో భాగవతం ఒకటి. "నన్నయ, తిక్కన, ఎర్రన" మహాకవులు నా పుణ్యంకొద్దీ భాగవతాన్ని తెలుగు చేయలేదు. దీనిని తెలుగులో రాసి పునర్జన్మ లేకుండా నా జన్మాన్ని సఫలం చేసుకుంటానని భావించిన కవి పోతన.

పోతన భాగవతంలోని 12 స్కంధములలో 5,6,11,12 తప్ప తక్కిన ఎనిమిది స్కంధములను తన చేతి మీదుగనే రచించెను. ఐదువది గంగనయు, ఆరవది ఏర్చూరి సింగనయు, తుది రెండు స్కంధములు వెలిగందల నారయయు పూర్తి చేసిరి. భాగవతంలోని కొన్ని పాత్రలు నేటికీ సజీవంగా నిలిచి వున్నాయి. ఎప్పటికీ సజీవంగా నిలిచే పాత్రల్ని సృష్టించడం మహాకవుల దార్శనికతకు నిదర్శనం. "ప్రహ్లాదుడు, గజేంద్రుడు, బలిచక్రవర్తి, కుచేలుడు" వంటి సజీవ పాత్రల్ని పోతన దర్శించాడు.పురాణ లక్షణమైన మానుష ధర్మం ఈ పాత్రల్లో నిక్షిప్తమై వుంది. ఈ పాత్రలన్నీ మానవీయ విలువలతో కూడి వుండి ఈనాటి తరానికి ఆదర్శప్రాయంగా వున్నాయని తెలియజేయడం ఈ పత్ర వుద్దేశ్యం.